క్లుప్తంగా

స్కూళ్లను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్


విద్యార్థులతో మాట్లాడుతున్న కిరణ్‌ప్రకాశ్

గంగాధర: మండలంలోని మహాత్మాజ్యోతిరావుపూలే మైనారిటీ గురుకుల విద్యాలయం, ఎస్సీ బాలుర వసతిగృహం, కేజీబీవీ, మోడల్ స్కూళ్లను మండల ప్రత్యేకాధికారి, కరీంనగర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(ల్యాండ్ ఆక్వేషన్) కిరణ్‌ప్రకాశ్ శుక్రవారం తనిఖీ చేశారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్నం భోజనం, విద్యాబోధన, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించి గురుకులాల నిర్వాహణపై సిబ్బందికి పలు సూచనలిచ్చారు. వెంట ఎంపీడీవో ధమ్మని రాము, పంచాయతీ కార్యదర్శి జిల్లెల లచ్చయ్య, ముదుగంటి అనిల్ తదితరులున్నారు.

వినూత్న నిరసన


విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

హుజూరాబాద్: రాష్ట్రంలోని ప్రైవేట్ కళాశాలలకు ఫీజు బకాయిలు, స్కాలర్‌షిప్‌లను ప్రభుత్వం వెంటనే విడుదల చేసేలా చూడాలని ఏబీవీపీ నాయకులు శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలోని గణనాథుడికి వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొస్కుల అజయ్ మాట్లాడుతూ.. విద్యారంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, బకాయిలు సకాలంలో విడుదల చేయకపోవడంతో విద్యార్థులను యాజమాన్యాలు ఒత్తిడికి గురిచేస్తున్నాయని, వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంజి, శ్రీకాంత్, బన్ని తదితరులు పాల్గొన్నారు.

మున్నూరుకాపులు రాజకీయంగా ఎదగాలి


సభ్యత్వం అందజేస్తున్న నాయకులు

మానకొండూర్: మున్నూరుకాపులు రాజకీయంగా ఎదగాలని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి దామర కొండ సంతోష పటేల్ అన్నారు. మానకొండూర్‌లో శుక్రవారం మున్నూరుకాపు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. మానకొండూర్ మండల అధ్యక్షుడు కదారి ప్రభాకర్ సభ్యత్వ రశీదులు అందజేశారు. రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న మున్నూరుకాపులు రాజకీయ, సామాజికంగా ఎదగడానికి కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు, శ్రీనివాస్, శనిగారం సంపత్, మడికొండ శ్రీనివాస్, గొండ శ్రీనివాస్, బొమ్మెల్ల వరప్రసాద్, కముటం సంపత్, తదితరులున్నారు.

పొన్నం సత్తయ్యకు నివాళి



చిగురుమామిడి: మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి పొన్నం సత్తయ్య వర్ధంతిలో పాల్గొన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, హుస్నాబాద్ వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ గీకురు రవీందర్, చిటుమల్ల రవీందర్, ఐరెడ్డి సత్యనారాయణరెడ్డి, నాయకులు కాసుగంటి సత్యనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ వంగర మల్లేశం, కానవేని శివకుమార్, పూదరి వేణుగోపాల్, యూత్ నాయకులు బోయిని నరేశ్ , మిట్టపెల్లి ఆదర్శ్ ఉన్నారు.

గౌడ సేవా పురస్కారం

జమ్మికుంట: హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామానికి చెందిన సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్‌కుమార్‌గౌడ్‌కు మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ గౌడ సేవా పురస్కారం అందజేశారు. రంజిత్‌కుమార్‌గౌడ్ సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.

వైభవంగా కుంకుమపూజ


గునుకులకొండాపూర్‌లో కుంకుమపూజలో పాల్గొన్న మహిళలు


పారువెల్ల శ్రీలక్ష్మీగణపతి ఆలయంలో...


చొప్పదండిలో...

చొప్పదండి: పట్టణంలోని వాసవీకన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం మహిళలు కుంకుమపూజ నిర్వహించారు. అనంతరం అన్నదానం చేపట్టారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

గన్నేరువరం: వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని గునుకులకొండాపూర్‌లో గ్రామ పంచాయతీ వద్ద యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి మండపంలో శుక్రవారం మహిళలు సామూహిక కుంకుమపూజ నిర్వహించారు. విఘ్నేశ్వరుడితో పాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మహిళలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.మండలంలోని పారువెల్ల శ్రీలక్ష్మీగణపతి ఆలయంలో వినాయక ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణనాథుడి విగ్రహం వద్ద మహిళలు కుంకుమపూజ నిర్వహించారు. అనంతరం అమ్మవారి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.



హుజూరాబాద్‌రూరల్: హుజూరాబాద్–జమ్మికుంట ప్రధాన రోడ్డు పక్కన మండలంలోని శాలపల్లి గ్రామ బస్టాడ్ ఆనవాళ్లు కోల్పోతుంది. పిచ్చిమొక్కలు, ముళ్లపొదలతో నిండిపోయి అస్తవ్యస్తంగా తయారైంది. బస్సు కోసం ఎదురుచూసే ప్రయాణికులు వర్షం కురిసే సమయంలో తడిసిపోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు నిరుపయోగంగా ఉన్న బస్టాండ్‌ను వినియోగింలోకి తీసుకురావాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
రవీంద్రనాద్, హుజూరాబాద్ డిపో మేనేజర్, సెల్ నం : 99592 25924

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227


జమ్మికుంట డిగ్రీ, పీజీ కళాశాలలో నివాళి అర్పిస్తున్న ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

జమ్మికుంట: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో తెలుగు అధ్యాపకురాలు శ్యామల ఆధ్వర్యంలో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. గిడుగు రామూర్తి పంతులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఎన్ని భాషలు నేర్చుకున్నా తెలుగు భాషకు సాటిరాదన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఓదెల్‌కుమార్, రాజేంద్ర, ఉమాకిరణ్, మాధవి, ఎంబడి రవి, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్, మమత, శ్రీనివాస్, సాయికుమార్, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం మోడల్ స్కూల్‌లో తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. తెలుగు వ్యవహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు వెంకట రామ్మూర్తి జయంతి పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ప్రిన్స్‌పాల్ ప్రభాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


కేశవపట్నం మోడల్ స్కూల్‌లో...

క్రీడా దినోత్సవం

కేశవపట్నం, తాడికల్ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలల్లో శుక్రవారం క్రీడా దినోత్సవం నిర్వహించారు. ఎంఈవో లక్ష్మీనారాయణ. హెచ్‌ఎం సుభాష్, ఫిజికల్ డైరెక్టర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం

జమ్మికుంట: ముంపు ప్రాంతాల్లోని సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారని బీజేపీ పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు ఆరోపించారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట కమిషనర్ వ్యాఖ్యలకు నిరసనగా బీజేపీ నాయకులు ధర్నా నిర్వహించారు. పట్టణంలోని పలు సమస్యలపై పలుమార్లు నిరసన చేపట్టినా ఫలితంలేదని, ఇంటి పన్నుల వసూలులో ముందంజలో ఉన్నామని గొప్పలు చెప్పుకుంటూ మూడు నెలలగా ఒక్క పని చేయడంలేదన్నారు. ఇటీవలి వర్షాలకు అంబేద్కర్, ఎంప్లాయిస్ కాలనీల్లోని ఇళ్లలోకి వరదనీరు వస్తుందని తెలిపినా పట్టించుకోలేదని కమిషనర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ధర్నా విరమింపజేశారు. కార్యక్రమంలోబీజేపీ నాయకులు రాజేందర్, శీలం శ్రీనివాస్, జీడి మల్లేశ్, రామారెడ్డి, స్వామి, పల్లపు రవి, బచ్చు శివన్న, నిరుపరాణి, కనుమల్ల లక్ష్మి, రాచపల్లి ప్రశాంత్ పాల్గొన్నారు.


మున్సిపల్ ఎదుట బీజేపీ నాయకుల ధర్నా

హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలని వినతి

చొప్పదండి: మండలంలోని ఆర్నకొండ, రాగంపేట గ్రామాల మధ్య పంది వాగుపై బ్రిడ్జి నిర్మించాలని బీజేపీ నాయకులు శుక్రవారం తహసీల్దార్ నవీన్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. ఏటా వర్షాకాలంలో రాకపోకలు నిలిచిపోవడంతో ఇబ్బందిపడుతున్నామని శిథిలమైన పాత వంతెన స్థానంలో కొత్తది నిర్మించాలన్నారు. కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కొద్దిపాటి వర్షానికి వాగు ఉప్పొంగుతోందని, హైలెవల్ బ్రిడ్జి నిర్మించి ప్రయాణికుల కష్టాలు పరిష్కరించాలన్నారు. ఆర్నకొండ నుంచి మల్యాల రోడ్డుతో పాటు రుక్మాపూర్ నుంచి కాట్నపల్లి రోడ్డు, భూపాలపట్నం నుంచి వెదురుగట్ట రోడ్డు, చొప్పదండి నుంచి మంగళపల్లి రోడ్డు, చాకుంట నుంచి ఫకీర్‌పేట ద్వారా రుక్మాపూర్ రోడ్డు, చాకుంట నుండి వెదురుగట్ట రోడ్లు అధ్వానంగా ఉన్నాయని నూతన రోడ్ల నిర్మాణంతోపాటు మరమ్మతులు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మహేశ్, మండల ఇన్‌చార్జి శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, రవి, గట్టయ్య, భూంరెడ్డి, సారయ్య, సుదర్శన్‌రెడ్డి, అంజయ్య, నర్సింహరెడ్డి, కుమార్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.


తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

స్థానిక ఎన్నికల్లో సత్తాచాటాలి

వీణవంక: రానున్న స్థానిక ఎన్నికల్లో బీజేపీ సత్తాచాటాలని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఇనుకొండ నాగేశ్వర్‌రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వీణవంకలో పార్టీ మండల అధ్యక్షుడు బత్తిని నరేశ్ గౌడ్ ఆధ్వర్యంలో బూత్ అధ్యక్షులు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. నరసింహారాజు, రఘు, సమ్మిరెడ్డి, ఆదిరెడ్డి, ప్రభాకర్, రాజు, రవీందర్, మల్లారెడ్డి, కొండాల్‌రెడ్డి, ఎల్లాగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

విజయవంతం చేయాలి

చొప్పదండి: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు కరీంనగర్ పర్యటనను విజయవంతం చేయాలని పార్టీ చొప్పదండి ఇంచార్జి కొలగాని శ్రీనివాస్ కోరారు. చొప్పదండిలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటడానికి సమయం వచ్చిందని, కేంద్ర ప్రభుత్వ పథకాలు ఇంటింటా ప్రచారం చేయాలని, సెప్టెంబర్ 3న పర్యటన ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బత్తుల లక్ష్మీనారాయణ, సింగిరెడ్డి కృష్ణారెడ్డి, మొగిలి సారయ్య, సింగిరెడ్డి భూంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

వీణవంక: వీణవంక తహసీల్దార్‌గా అనుపమ ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. ఎంపీటీసీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు నాగిడి సంజీవరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ కట్కూరి మధుసూదన్‌రెడ్డి శుక్రవారం ఆమెను శాలువాలతో సన్మానించారు. భూభారతి దరఖాస్తులు త్వరగా పరిష్కారమయ్యేలా చొరవ చూపాలని తహసీల్దార్‌కు విజ్ఞప్తి చేశారు.

రామడుగు: రామడుగు ఎంఈవోగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందుతున్న అంబటి వేణుకుమార్‌ను శుక్రవారం ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు సన్మానించారు. ఎలాంటి విభేదాలు లేకుండా ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల ఉన్నతికి కృషి చేశారని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పంజాల జగన్మోహన్‌గౌడ్, ఉప్పు శ్రీనివాస్, మునీందర్, కిరణ్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి ఎస్జీఎఫ్ క్రీడా పోటీలు

జమ్మికుంట: పట్టణంలోని బాలుర పాఠశాల మైదానంలో సెప్టెంబర్ 2 నుంచి 4వ తేదీ వరకు మండల స్థాయి ఎస్జీఎఫ్ క్రీడా పోటీలు నిర్వహించనున్నామని ఎంఈవో హేమలత శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా సెప్టెంబర్ 2న బాలికల అండర్ -14, 17 విభాగంలో ఖోఖో, వాలీబాల్, కబడ్డీ, 3 బాలుర అండర్-14, 17 విభాగంలో ఖోఖో, వాలీబాల్, కబడ్డీ, 4న అథ్లెటిక్స్ అండర్-14, 17 విభాగంలో బాల, బాలికలకు పోటీలు నిర్వహించనున్నామని, పోటీల్లో పాల్గొనే విద్యార్థులు బర్త్ సర్టిఫికెట్, ఆధార్‌కార్డుతో ఎస్‌జీఎఫ్ కార్యదర్శి శ్రీలతను సంప్రదించాలని పేర్కొన్నారు.

నేడు సివిల్ రైట్స్ డే

రామడుగు: మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో శనివారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించనున్నామని తహసీల్దార్ రాజేశ్వరీ ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజలు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

నియామకం

మానకొండూర్: యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా కో ఆర్డినేటర్‌గా మండలంలోని గంగిపల్లి గ్రామానికి చెందిన ముక్కెర సతీశ్‌కుమార్ నియామకమయ్యారు. ఈసందర్భంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మజిత్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రం వాసుకు సతీశ్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

శంకరపట్నం: యువజన కాంగ్రెస్ శంకరపట్నం మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా మండలంలోని కొత్తగట్టు గ్రామానికి చెందిన ఎడ్ల శివ రెండోసారి నియామకమయ్యారు. మొలంగూర్ గ్రామానికి చెందిన దండు చిరుసాయిని సోషల్ మీడియా కో-కోఆర్డినేటర్‌గా నియామకం చేసినట్లు పార్టీ నాయకులు తెలిపారు. వీరి నియామకం పట్ల మండలంలోని నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

మానసిక దివ్యాంగుల పాఠశాలకు చేయూత


ఫ్రిడ్జ్ ప్రారంభిస్తున్న దాత తల్లిదండ్రులు

జమ్మికుంట: పట్టణంలోని సాయి మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలకు పట్టణానికి చెందిన బచ్చు శివకుమార్ ప్రేమలత దంపతుల రెండో కూతురు ఎన్‌ఆర్‌ఐ కండె రాకేశ్‌దీపిక జన్మదినం సందర్భంగా రూ.80 వేలు విలువ చేసే ఫ్రిజ్, జనరేటర్, రెండు సీలింగ్ ఫ్యాన్లు నిర్వాహకుడు బుచ్చి రాములుకు అందజేశారు. దాతలకు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కొండ్లె నగేశ్, తదితరులు పాల్గొన్నారు.

రామడుగులో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

రామడుగు: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు నాయకులు, కార్యకర్త సిద్ధం కావాలని రామడుగు సింగిల్ విండో చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వీర్ల వెంకటేశ్వర్‌రావు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం పార్టీ మండల అధ్యక్షుడు గంట్ల జితేందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ప్రతి గ్రామ పంచాయతీలో అధికారులు ఓటర్ లిస్టు ప్రదర్శించారని, తప్పులుంటే అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. సమావేశంలో మాజీ ఎంపీపీలు కిష్టారెడ్డి, మురళి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మామిడి తిరుపతి, గంట్ల వెంకట్‌రెడ్డి, రైతుబంధు జిల్లా మాజీ కమిటీ సభ్యుడు వీర్ల సంజీవరావు, నాయకులు చాడ ప్రభాకర్‌రెడ్డి, నాగి శేఖర్, ఒంటెల వెంకటరమణారెడ్డి, దాసరి రాజేందర్‌రెడ్డి, వీర్ల రవీందర్‌రావు, పూడురు మల్లేశం పాల్గొన్నారు.



వినాయక నిమజ్జన ఏర్పాట్లు పరిశీలన


ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఏసీపీ, మున్సిపల్ అధికారులు


హుజూరాబాద్‌లో..

హుజూరాబాద్: పట్టణ శివారులోని ఎస్సారెస్పీ కెనాల్ వద్ద వినాయక నిమజ్జనోత్సవ ఏర్పాట్లను టౌన్ సీఐ కరుణాకర్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య శుక్రవారం పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా, ప్రశాంత వాతావరణంలో విగ్రహాల నిమజ్జనం నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో కార్యాలయ మేనేజర్ భూపాల్‌రెడ్డి, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

జమ్మికుంట: పట్టణంలోని నాయిని చెరువు వద్ద హుజూరాబాద్ డివిజన్ ఇన్‌చార్జి ఏసీపీ శ్రీనివాస్‌జి, పోలీసు సిబ్బంది, మున్సిపల్ అధికారులు నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ నాగరాజు, మున్సిపల్ ఈఈ శ్రీకాంత్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య సేవలు అభినందనీయం



జమ్మికుంట: ప్రజలకు వైద్య సేవలు అందించడం అభినందనీయమని డీఎంహెచ్‌వో డా.వెంకటరమణ అన్నారు. పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం వావిలాల పీహెచ్‌సీ హెల్త్ సూపర్‌వైజర్ రత్నమాల ఉద్యోగ విరమణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సహ ఉద్యోగులు శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు అందజేసి వీడ్కోలు తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారులు వరుణ, తులసీదాస్, పంజాల ప్రతాప్‌గౌడ్, మోహన్‌రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

'అసత్య ఆరోపణలు చేయొద్దు'

హుజూరాబాద్: పట్టణ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న మున్సిపల్ కమిషనర్‌పై ఆరోపణలు చేయడం మానుకోవాలని మాజీ కౌన్సిలర్లు స్పష్టం చేశారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మున్సిపాలిటీని క్లీన్ అండ్ గ్రీన్‌గా మార్చడానికి ప్రతిరోజు ఉదయం ఆరు గంటల నుంచే పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తున్నారని, పన్నులు వసూలు ప్రతి ఇంటికీ మంచినీరు అందిస్తున్నారని, కమిషనర్ కార్యాలయంలో పెళ్లిరోజు వేడుకలు వార్తలను ఖండించారు. కమిషనర్ ప్రతిష్టకు భంగం కలిగే అసత్య ప్రచారాలు చేయొద్దని కోరారు. సమావేశంలో మాజీ కౌన్సిలర్లు తోట రాజేంద్రప్రసాద్, పైళ్ల వెంకటరెడ్డి, యాదగిరినాయక్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, ప్రజా సంఘాల నాయకులు వేల్పుల రత్నం ఉన్నారు.

సైకిళ్లు పంపిణీ



శంకరపట్నం: మండలంలోని ఏరడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు మోదీ కానుకగా కేంద్రమంత్రి బండి సంజయ్‌కుమార్ అందించిన సైకిళ్లను మండలంలోని బీజేపీ నాయకులు శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అనిల్, వెంకట్‌రెడ్డి, సమ్మిరెడ్డి , అశోక్, రాజు, శ్రీనివాస్, నాగయ్య, స్వామి తదితరులున్నారు.

క్రీడా దుస్తులు..



చొప్పదండి: జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని చొప్పదండిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శుక్రవారం క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. భూపాలపట్నం యూపీఎస్‌కు చెందిన ఉపాధ్యాయురాలు తుమ్మనపల్లి శ్రీవిద్య సహకారంతో క్రీడా దుస్తులను హెచ్‌ఎం వైద్యుల రాజిరెడ్డి క్రీడాకారులకు అందించారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ కొమురోజు కృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మృతి

చిగురుమామిడి: మండలంలోని రామంచ గ్రామానికి చెందిన పులి నారాయణ(58) రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎస్సై సాయికృష్ణ తెలిపిన వివరాలు... నారాయణ ఈనెల 22న బైక్‌పై ఇందుర్తి నుంచి చిన్నముల్కనూర్ వస్తుండగా కార్ ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన నారాయణను కరీంనగర్ ప్రభుత్వాసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతి చెందాడని భార్య పుష్ప ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నామని వివరించారు.

మిస్సింగ్ కేసు



శంకరపట్నం: మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన కోడూరి కీర్తన (26), కొడుకు వేదాన్స్(5)పై శుక్రవారం అదృశ్యం కేసు నమోదు చేశామని ఎస్సై శేఖర్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 27న కీర్తన కొడుకును తీసుకొని ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదని, భర్త సాయికృష్ణ ఫిర్యాదుతో మిస్సింగ్ కేసు నమోదు చేశామన్నారు.